www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 28 సెప్టెంబరు 2025
5
చిత్తూరు

ఏనుగుల దాడి

పంటలు ధ్వంసం

ప్రజాశక్తి -రొంపిచర్ల: పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతీ నగరి, మిట్టమీద రాచపల్లి గ్రామాలకు చెందిన రైతులు కృష్ణారెడ్డి, ప్రభాకర్, సుధాకర్ తదితర రైతులకు చెందిన పంటలను శనివారం తెల్లవారుజామున ఏనుగులు దాడి చేసి ధ్వంసం చేశాయి. టమోటా, వరి, మామిడి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దేవలంపేట సమీపంలోని అడవిలో నుంచి ఏనుగుల గుంపు శనివారం తెల్లవారు జామున బయలుదేరి పంటలను ధ్వంసం చేసి, టమోటా చెట్లకు నాటిన కొయ్యలను తొక్కి నాశనం చేశాయి. దీంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. వ్యవసాయం చేయాలంటేనే ఏనుగులతో భయపడాల్సి వస్తోందని రైతులు వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

ఏనుగులు తొక్కి ధ్వంసం చేసిన పంటను చూపుతున్న రైతులు

నాయకుల హామీలు నీటి మూటలు!

- మారని గ్రామీణ రోడ్ల దుస్థితి - అవస్థల్లో ప్రజలు

ప్రజాశక్తి- పూతలపట్టు: ప్రజా ప్రతినిధుల మాటలు నీటి మూట లేనని మరోసారి తేటతెల్లమైంది. రాష్ట్రంలో రోడ్ల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారమయ్యాయని, 'రాష్ట్రంలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు..' అని ఈనెల 24న రోడ్డు భవనాల శాఖ మంత్రి జనార్ధన్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. కానీ క్షేత్ర స్థాయిలో ఇందుకు విరుద్ధంగా గ్రామీణ రహదారులు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. కొన్నిచోట్ల తారు రోడ్లు కనుమరుగై మట్టి రోడ్లు దర్శనమిస్తున్నాయి. మరి కొన్నిచోట్ల బావులను తలపించేలా పెద్ద పెద్ద గుంతలు ప్రజలను ప్రమాదాలకు గురి చేస్తున్నాయి. పూతలపట్టు మండలంలో కొన్ని రహదారుల దుస్థితి ఇందుకు అద్దం పడుతున్నాయి.

ఏళ్ల తరబడి దుస్థితిలో రహదారి

పూతలపట్టు మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రం ముందు నెలకొన్న రోడ్డు దుస్థితిలో వుంది. ఈ రహదారి బావిని తలపించేలా ఒకవైపు రోడ్డు పూర్తిగా కోతకు గురై గులకరాళ్లు తేలాయి. ఇక్కడ ఏమాత్రం చోదకులు అదుపు తప్పినా పెను ప్రమాదం సంభవించే అవకాశం వుంది. ఒకవైపు పెద్ద కాలువ లా ఉండడంతో ఒక వాహనం మాత్రమే వెళ్లాల్సిన పరిస్థితి. ఎదురుగా వచ్చే వాహనం ఆగి వెళ్లాల్సి వస్తోంది. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహన చోదకులు ఇక్కడ నిత్యం ప్రమాదాల బారిన పడు తున్నారు. ఇక్కడే సచివాలయం కూడా ఉండడంతో ప్రయాణికుల రాకపోకలు అధికంగా ఉంటాయి.

తారు పోయి మట్టి మిగిలింది..

మండలంలోని బత్తల వారి పల్లె గ్రామం వద్ద తారు రోడ్డు పూర్తిగా కనుమరుగై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం ఇక్కడ ప్రమాదాలు సంభవిస్తున్న నేపథ్యంలో గ్రామస్తులు గుంతల్లో మట్టి పోశారు. కానీ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో యధావిధిగా గుంతలు ఏర్పడ్డాయి. దీంతో చోదకులకు అవస్థలు తప్పడం లేదు. నాలుగు చక్రాల వాహనాలు సైతం ఇక్కడ వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. బాటసారులు సైతం ఈ మార్గంలో వెళ్లడానికి తంటాలు పడుతున్నారు. చీకటి పడితే ఇక్కడ మరింత ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి.

మిట్టపాలెం వద్ద రోడ్డు దుస్థితి

బత్తల వారి పల్లి గ్రామం వద్ద కనుమరుగైన తారు రోడ్డు

చినుకు పడితే చిత్తడే..

మండలంలోని మిట్టపాలెం వద్ద చినుకు పడితే రహదారి చిత్తడిగా మారుతోంది. తారు రోడ్డుపై చిన్నపాటి వాగు నీరు పారుతుండడంతో కొన్ని సంవత్సరాల క్రితం తారు పూర్తిగా కను మగైంది. కొన్ని రోజులు వాహనాల రాకపోకలు సైతం ఆగి పోవడంతో గ్రామస్తులు మట్టి పోసి రహదారి మరమ్మతు లు చేపట్టారు. ప్రస్తుతం అప్పుడప్పుడూ కురుస్తున్న వర్షాలతో మట్టి కొట్టుకుపోయి బావులను తలపించేలా గుంత లు ఏర్పడడంతో రాక పోకలకు తీవ్ర అంత రాయం ఏర్పడుతోంది. ఈ మార్గం మరో 12 గ్రామాలకు అనుసంధానంగా ఉండడం వల్ల వాహనాల రాకపోకలు అధికంగా ఉంటా యి. ప్రజా ప్రతినిధుల మాటలు నీటి మూట లు గానే మిగిలాయి. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకొని రహదారుల మరమ్మతులు చేప ట్టాలని గ్రామీణ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

మాట్లాడుతున్న బాధితురాలి బాధితురాలు, ఆమె తల్లిదండ్రులు,

భర్త, అత్తింటి వేధింపులు

- ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు
- న్యాయం చేయాలని బాధితురాలి అభ్యర్థన

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: తనకు చిన్న వయసులోనే వివాహమైందని అప్పటి నుండి అత్తింటి వేధింపులు మొదలయ్యాయని భర్త శివాజీ అతని కుటుంబం తరపున తీవ్ర గృహహింసకు గురయ్యానని బాధితురాలు శిరీష ఆరోపించింది. తాను పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేసింది. బాధితురాలి కథనం మేరకు.. ఇంటర్ చదువుతున్న తనకు ఇటీవలే వివాహం చేశారని, అప్పటి నుండి భర్త, అతని కుటుంబ సభ్యుల నుండి వేధింపులు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేసింది. శారీరకంగా, మానసికంగా తనను హింసించారని, అర్ధరాత్రి నోటిలో గుడ్డలు కుక్కి గొంతు పిసికి చంపడానికి కూడా ప్రయత్నించారని బాధితురాలు శిరీష తెలిపింది. దీనిపై ఈ నెల 20న బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌లో తాను ఫిర్యాదు చేశానని 'ఈ హింసలో భర్తతో పాటు అతని తల్లిదండ్రులు కూడా పాలు పంచుకున్నారని ఆమె ఆరోపించింది. తాను ఫిర్యాదు చేసి వారం దాటినా ఇంకా నిందితులను పోలీసులు ప్రశ్నించకపోవడం బాధితులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. బాలికలకు జరిగే అఘాయిత్యాలపై అధికారులు ఇలా నిర్లక్ష్యంగా ఉంటే న్యాయం ఎప్పుడు జరుగుతుంది?' అని బాధితుల కుటుంబం ప్రశ్నించింది.

బాధిత కుటుంబం ఆవేదన

"మాకు నలుగురు ఆడపిల్లలు ఉన్నారు. పెద్ద కూతురికి పెళ్లి చేయడం వల్ల బరువు తగ్గుతుందని కొన్ని మాటలు విని అప్పట్లో తొందరపడ్డామని, కానీ మా కూతురి జీవితం ఇలా మసకబారి పోతుందని ఊహించలేదు' అని శిరీష తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

నిందితులను అరెస్టు చేయాలి

నిందితులను వెంటనే అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని లేని పక్షంలో జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. తమ సమస్యను ఎవరూ పట్టించుకోకపోతే మా కుటుంబం ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

స్నేహితులతో సినీ హీరో సప్తగిరి ప్రసాద్

సరదాగా స్నేహితులతో సప్తగిరి ప్రసాద్

ప్రజాశక్తి -బంగారుపాలెం: సరదాగా స్నేహితులతో సినీ హీరో సప్తగిరి ప్రసాద్ శనివారం మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో స్నేహితులతో కలిసి సరదా గా కొంతసేపు క్రికెట్ ఆడి ఉత్తేజపరిచారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బాల్యంలో బంగారుపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించామని అప్పుడు ఏర్పాటు చేసుకున్న చిన్ననాటి స్నేహితులతో అప్పుడప్పుడు సరదాగా గడిపేందుకు బంగారు పాల్యం వస్తున్నానని, 'పాత స్నేహితులు కలవడంలో ఉన్న తృప్తి ఆ మజా వేరయా..'! అని ఆనందం వ్యక్తం చేశారు. ఆయన వెంట స్నేహితులు దావూద్ ప్రకాష్, కుటుంబ సభ్యులు సరదాగా కొంతసేపు మైదానంలో గడిపారు.

కూరగాయల వ్యాపారి కుమారుడు టీచర్‌గా ఎంపిక

ప్రజాశక్తి -రొంపిచెర్ల: కూరగాయల వ్యాపారి షేక్ బావాజీ కుమారుడు షేక్ అయూబ్ టీచర్‌గా ఎంపిక అయ్యారు. రొంపిచెర్ల మండలంలోని రొంపిచెర్ల గ్రామ పంచాయతీ, హైస్కూల్ వీధిలో కూరగాయల వ్యాపారిగా ఉన్న షేక్ బావాజీ కుమారుడు షేక్ అయూబ్ టీచరుగా ఎంపిక అయ్యారు. ప్రభుత్వం నిర్వహించిన డీఎస్‌సిలో ఎస్జీటీ ఉర్దూ విభాగంలో షేక్ అయూబ్ 18వ ర్యాంక్ సాధించి ఉర్దూ ఉపాధ్యాయుడిగా అర్హత సాధించాడు. దీంతో ప్రభుత్వం అందించిన నియామక పత్రం అందుకున్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి బాగా చదివి డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించి టీచర్‌గా ఎంపిక కావడంతో గ్రామస్థులు షేక్ అయూబ్ ను అభినందించారు.

టీచర్‌గా ఎంపికైన అయూబ్

ట్రాఫిక్ ఇబ్బందులు రానివ్వొద్దు: సీఐ

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వ్యాపారులు వ్యవ హరించాలని అర్బన్ సీఐ శంకరయ్య పేర్కొన్నారు. కుప్పం పట్టణంలో వ్యాపారు లు రోడ్లపై ఇష్టారాజ్యంగా వాహనాలు పార్కు చేసి లోడింగ్, అన్ లోడింగ్ చేస్తున్నడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతుండడంతో శనివారం ట్రాన్స్‌పోర్టు సిబ్బందితో సిఐ సమావేశం నిర్వహించారు. ఎప్పుడు పడితే అప్పుడు లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఉదయం 8 గంటల్లోపు, మధ్యాహ్నం ఒంటి గంట నుండి రెండు గంటల లోపు, రాత్రి 9 గంటల తర్వాత అన్‌లోడింగ్ చేసుకోవాలని సిఐ శంకరయ్య సూచించారు.

ఆర్మీ, నేవీ, ఎయిర్ వింగ్ ఉద్యోగాలకు విద్యార్థులను ఎంపిక చేస్తున్న దృశ్యం

దేశభక్తులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ప్రజాశక్తి -పుంగనూరు: కళాశాలల నుండి విద్యార్థులను క్రమశిక్షణ, నాయకత్వం, దేశభక్తితో కూడిన పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉద్దేశించిన ఒక ప్రధాన యువజన సంస్థ అని ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో వైస్ ప్రిన్సిపల్ కే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇది ఆర్మీ, నేవీ, ఎయిర్ వింగ్‌లతో కూడిన ఒక స్వచ్ఛంద సంస్థ, ఇది యువతలో సేవాభావం, క్రమశిక్షణ, లౌకిక దృక్పథం పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఎన్‌సిసి అధికారి కే సోమరాజు 35 ఆంధ్ర బెటాలియన్ అధికారి ఆధ్వర్యంలో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించి విద్యార్థు లను ఎంపిక చేశారు. విద్యార్థిని విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. 60 మందికి పరీక్షలు నిర్వహించగా 40 మంది విద్యార్థులను ఎంపిక చేశారు.

దళితుల సాగు భూములకు హక్కులు కల్పించాలి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వినతి

ప్రజాశక్తి - రామకుప్పం : రామకుప్పం మండలంలోని బల్ల రెవెన్యూ గ్రామ పరిధిలో ప్రభుత్వం పేద, దళిత, మైనార్టీ రైతులకు అందించిన ఆసైన్డ్ సాగు భూములకు పూర్తి హక్కులు కల్పించాలని కోరుతూ శనివారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులరాజు ఆధ్వర్యంలో తహశీల్దారు కొలేష్‌కు బాధితులు శనివారం వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 2007లో బల్ల గ్రామానికి చెందిన దళితులు, మైనార్టీ, పేద బడుగులు సుమారు 14 మంది రైతులకు ప్రభుత్వం భూమిని కేటాయిస్తూ డి ఫారంలు అందించిందన్నారు. అప్పటినుండి ఆ భూములను వారే సాగు చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఆ భూములను వీరికి కేటాయించక ముందే తమిళనాడుకు చెందిన కొందరికి అందించి వారి పేర్లను ఆన్‌లైనులో ఉంచారన్నారు. స్థానికేతరులు కావడం తో వారికి భూమి హక్కు రద్దు పరచి తమకు డి ఫారంను అధికారులు అందించారని, ఆన్‌లైనులో పాత వారి పేర్లు ఉండటంతో దాన్ని రద్దు పరచి తమ పేర్లను ఆన్‌లైనులో నమోదు చేసి పాసు బుక్కులు అందించాలని భాధితులు కోరుతున్నారు. ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్నా తమ సమస్య పరిష్కారం కాలేదని వారు వాపోయారు. త్వరలోనే క్షేత్ర స్థాయిలో సాగుభూములను, రికార్డులను పరిశీలించి న్యాయం చేస్తామని బాధితులకు తహశీల్దారు తెలిపారు.

తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

గర్భిణుల నమోదు వందశాతం చేయాలి

- కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ :

ప్రతి పిహెచ్‌సి పరిధిలో గర్భిణుల నమోదు వంద శాతం చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశం మందిరంలో వైద్యాధికారులతో కలిసి వర్చువల్ విధానం ద్వారా ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడేల్, పీహెచ్‌సీ డాక్టర్లతో, జిల్లా వైద్యాధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణుల నమోదు తప్పక చేయాలని, పిహెచ్‌సిలలో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలన్నారు. గర్భిణుల నమోదు 12 వారాలకే తప్పక చేయాలని, ఇప్పటికీ 80 శాతం మాత్రమే పూర్తయిందని, మిగిలిన 20 శాతం వారం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కాని వాటికి కారణాలు రాతపూర్తకంగా ఇవ్వాలన్నారు. హై రిస్క్ గర్భిణులను, టీనేజ్ గర్భిణుల నమోదు చేసినప్పటి నుంచి కాన్పుకు వారం ముందు హాస్పిటల్‌లో జాయిన్ చేసే వరకు తప్పక ఫాలోఅప్ ఉండాలన్నారు. అన్ని కాన్పులు ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగేలా చూడాలన్నారు. గర్భిణులకు రక్తహీనత లేకుండా ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఇంప్రూ చేయించాలని, పీహెచ్ సి అత్యవసర సేవలు తప్ప ప్రతి ఆరోగ్య సేవలను పిహెచ్‌సిలోనే ఇవ్వాలని తెలిపారు. గర్భిణుల అభ ఐడి క్రియేట్ చేయాలన్నారు. పుట్టిన ప్రతి బిడ్డను రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వారికి నిర్దేశించిన సమయంలో వాక్సినేషన్ వేసి పిల్లల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు చూసేందుకు అవకాశం ఉంటుందని ఈ విషయంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, బాధ్యతా యుతంగా పని చేయడంలో మెడికల్ ఆఫీసర్లు కీలకపాత్ర పోషించాలన్నారు. ఎంఆర్ 1, ఎంఆర్ 2 తక్కువ శాతం ఉన్నకారణంగా వాటిని వంద శాతానికి తీసుకురావాలని తెలిపారు. తక్కువగా ఉన్న వాటన్నిటిని వారం లోపు వంద శాతానికి తీసుకురావాలన్నారు. తక్కువ రిజిస్ట్రేషన్ ఉన్న ఏఎన్ఎం, వైస్ పిహెచ్ సి డాక్టర్లు అందరూ ప్రతి కేసుకు కారణాలతో సహా సంతకం చేసి కాపీ ఇవ్వాలనీ, లేకుంటే తీవ్ర చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వైద్యాధికారులను హెచ్చరించారు. తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో కచ్చితంగా పరిశీలించి ఎలాంటి పొరబాట్లు ఉన్నా సంబంధిత వైద్యులపై శాఖపరమైన చర్యలు చేపడుతామని హెచ్చరించారు, మ్యాపింగ్ పై ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సరి చేసుకోవాలని గర్భిణులు, చిన్న పిల్లలకు ఆధార్ కార్డుతో అనుసంధానం వుందా.. లేదా? పరిశీలించాలని వైద్య సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు సుధారాణి, డిసిహెచ్‌ఎస్ డాక్టరు పద్మాంజలి, డాక్టరు హనుమంత రావు, డాక్టరు ప్రవీణ్, డాక్టరు అనూష, ప్రోగ్రాం అధికారులు, పిహెచ్‌సి డాక్టర్లు, సూపరువైజర్లు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

ప్రభుత్వమే మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని కోరుతూ వైసిపి లీగల్ సెల్ అడ్వకేట్లు కలెక్టరేట్ ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేసి కలెక్టరుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వైసిపి లీగల్ సెల్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం జిల్లా కో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసేలా చేసిన ప్రయత్నాలను కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేటు టెండర్లను పిలవడం అత్యంత దారుణమన్నారు. మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని కోరుతూ లీగల్ సెల్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పూనుకోనున్నట్లు తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి లీగల్ సెల్ అడ్వకేట్లు

రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్‌కి సన్మానం

ప్రజాశక్తి- రామకుప్పం: కూటమి ప్రభుత్వం ఇటీవల నామినేటెడ్ పదవులు భర్తీ చేసింది. రామకుప్పం మండలానికి చెందిన మునస్వామికి రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్‌గా అవకాశం కల్పించారు. శనివారం కూటమి నేతలు ఆనిగానూరులో ఆయనకు శాలువాలు కప్పి పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. టిడిపిలో కష్టపడిన ప్రతి కార్యకర్తలకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు. పార్టీ స్థాపితం నుండి కార్యకర్తల కృషికి అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సులోచన గుర్రప్ప, రామ్మూర్తి, జయ ప్రకాష్, జయశంకర్, మహేష్, కృష్ణారెడ్డి, బీరప్ప, సుభాష్, మహేంద్ర నాయుడు, గోపాల్ రెడ్డి,శంకరాచలం, కేశవులు ,లోకేష్, నవీన్ మురుగేష్ పాల్గొన్నారు.

రూ. 8 కోసం పోరాటం!

- ఇచ్చితీరాల్సిందేనంటున్న రైతులు
- లేదంటే మరో పోరాటానికి సిద్ధం

ప్రజాదృష్టి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కచ్చితంగా రూ.8 ఫ్యాక్టరీలు చెల్లించాల్సిందేనని మంత్రి ఆదేశించారు. జిల్లా రైతాంగం పర్మిట్ల కోసం, మామిడి కాయలు ఫ్యాక్టరీలకు తోలేందుకు పడ్డ నరక యాతన, చివరకు విధిలేక ర్యాంపు నిర్వాహకులకు కారుచౌకగా కాయలు తోలిన విషయం ప్రభుత్వ అధికారులతో సహా అందరికీ తెలుసు. ఆ తర్వాత కుప్పం పర్యటన సందర్భంగా సీఎం ఫ్యాక్టరీల వారితో సమావేశం ఏర్పాటు చేసి రూ. 8 కచ్చితంగా చెల్లించాలని ఆదేశించారు. ఈ మేరకు రైతులు జ్యూస్ ఫ్యాక్టరీలకు అష్టకష్టాలు పడి మామిడి కాయలు తరలించారు. మూడు నెలలు గడుస్తున్నా టన్నుకు రూ. 8వేలు చెల్లింపు విషయంలో జ్యూస్ ఫ్యాక్టరీలు మేనమేషాలు లెక్కిస్తున్నాయి. సాక్షాత్తు ముఖ్యమంత్రి, వ్యవ సాయ శాఖ మంత్రి ప్రకటించిన ధర ఇచ్చేందుకు జ్యూస్ ఫ్యాక్టరీలు నిరాకరిస్తూ మామిడి రైతులు మోసం చేసేందుకు పూనుకోవడంతో మరో పోరాటానికి ఉమ్మడి జిల్లాలోని మామిడి రైతులు సిద్ధమవుతున్నారు.

సెప్టెంబరు 20వ తేదీ కల్లా అకౌంట్లో నాలుగు రూపాయలు వేస్తామని జిల్లా యంత్రాం గం చెప్పిన మాట సైతం బూటకమైంది. మామిడి రైతుల ఉద్యమంతో తొలుత రాష్ట్ర ప్రభుత్వం ఆరు లక్షల టన్నులు క్రషింగ్ దృష్టిలో వుంచుకొని రూ. 260 కోట్లు మంజూరు చేసింది. కేంద్రం నుండి ఒక లక్ష టన్నులకు మొదటి సారి రూ. 1090 చొప్పున రూ.109 కోట్లు విడుదల చేసింది. మొత్తం క్రషింగ్ అయింది 4 లక్షల టన్నులే కావడంతో రూ. 160 కోట్లు, ఫ్యాక్టరీ, ర్యాంపుల నుండి రూ. 8 చొప్పున రూ. 320 కోట్లు మొత్తం రూ. 480 కోట్లు జిల్లా రైతాంగా నికి జమ కావాల్సి ఉంది. జిల్లా యంత్రాంగం వద్ద ఉన్న రూ.369 కోట్లు, ప్రభుత్వ సబ్సిడీ నాలుగు రూపాయలు అయితే రూ. 160 కోట్లే అవుతుంది. ఇంకా ప్రభుత్వం వద్ద రూ. 209 కోట్లు మిగిలి ఉంటుంది. ఫ్యాక్టరీలు, ర్యాంపులు ప్రభుత్వ ఉత్తర్వును ధిక్కరించి రూ.6 , రూ.3 ఇస్తే, మిగతా మొత్తం ప్రభుత్వం వద్ద ఉన్న రూ. 209 కోట్లు మిగులు నుండి రైతాంగం అకౌంట్లలో జమ చేయాలి. రైతుల అకౌంట్లో రూ.12 చొప్పున మొత్తం రూ.480 కోట్లు జమ కావాల్సిందే.

కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు (ఫైల్ ఫొటో)

ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీ రూ.480 కోట్లు, జ్యూస్ ఫ్యాక్టరీలు 39 వేల మంది మామిడి రైతులకు చెల్లించాల్సిన టన్నుకు రూ. 8 వేలు చెల్లించాలని కోరుతూ ఉమ్మడి జిల్లాలోని మామిడి రైతులు మరో పోరాటానికి సిద్ధం అవుతున్నారు. అక్టోబర్ మొదటి వారంలో మామిడి రైతుల సంక్షేమ సంఘం, రైతుల సంఘాల నేతృత్వంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు.

చంద్రబాబుది అరాచక పాలన

- ఓట్లను తొలగించటం, వ్యవస్థలను మేనేజ్ చేస్తారు..
- వైసిపికి రాష్ట్రంలో 18 లక్షల మంది క్రియాశీలక సైన్యం
- పుంగనూరు వైసిపి విస్తృత సమావేశంలో సజ్జల, పెద్దిరెడ్డి, భూమన

ప్రజాశక్తి - పుంగనూరు: చంద్రబాబుది అరాచక పాలన అని, ఓట్లను తొలగించటం, వ్యవస్థలను మేనేజ్ చేయడం ఆయన వైజం అని, వైసిపి తిరుగులేని శక్తిగా ఎదుగుతోందని ఆ పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పార్టీకి 18 లక్షలు మంది క్రియాశీలక సైన్యం ఉందని ధీమా వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజక వర్గం సదుం మండలం యర్రాతివారిపల్లెలో శనివారం వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన పుంగనూరు నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఇంకా ఈ సమావేశానికి తిరుపతి, చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, మాజీ మంత్రి నారాయణస్వామి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల నియోజక వర్గాల సమన్వయకర్తలు, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డి, ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, నిసార్ అహ్మద్, వెంకటేగౌడ్, డాక్టర్ సునీల్‌కుమార్, విజయానందరెడ్డి, నూకతోటి రాజేష్, బియ్యపు మధుసూదన్‌రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి సహా పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమం అందించడమే అజెండాగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిందని, సంస్థాగతంగా పార్టీ నిర్మాణంపై దృష్టిపెట్టామని, రాబోయే 30 ఏళ్లలో తిరుగులేని శక్తిగా వైసిపిని బలోపేతం చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో వైసీపీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతోందన్నారు. రాబోయే వైఎస్ జగన్ పాలనలో కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుంది. కార్యకర్తల పాత్ర ప్రత్యక్షంగా ఉంటుందన్నారు. వైఎస్ జగన్ ఐదేళ్లలో ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పాలన చేశారు. టీడీపీ కమిటీలు దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయన్నారు. ఏపీలో చంద్రబాబు అన్యాయ పాలన చేస్తున్నారని, ఓట్లను తొలగించడం, వ్యవస్థలను మేనేజ్ చేయడం చంద్రబాబుకు తెలుసునని, ప్రతీ వైసిపి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలన్నారు. బూత్ లెవల్‌లో నిత్యం పరిశీలిస్తూ ఉండాలని, ఎల్లో మీడియా, సోషల్ మీడియా గ్లోబల్ ప్రచారం చేస్తున్నారు. మన వాళ్ళు సోషల్ మీడియా ద్వారా వాటిని అడ్డుకుంటున్నారు. వ్యక్తిత్వ హననం, అబద్ధపు ప్రచారం చేస్తున్న ఎల్లో మీడియాను మన సోషల్ దీటుగా ఎదుర్కొంటోందన్నారు. వ్యక్తిగతంగా దాడికి రెడ్ బుక్ ఉపయోగించారు. మనం డిజిటల్ బుక్‌ను లాంచ్ చేశామని, కార్యకర్తలకు ఎంత ప్రాధాన్యత ఇవ్వబోతున్నామనే దానికి ఇది గుర్తు అన్నారు. ఫిర్యాదులు వస్తున్నాయి, వీడియోలు రికార్డు చేస్తున్నామని, డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా నమోదు చేయవచ్చన్నారు.

రాబోయే రోజుల్లో కమిటీలకే పూర్తి బాధ్యత

వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాలు మేరకు గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేశాం. గ్రామ కమిటీలకే పూర్తి బాధ్యత, రాబోయే ఐదేళ్లు వీరికే బాధ్యత అప్పగిస్తామని, పుంగనూరు నియోజక వర్గంలోని 112 గ్రామాల పార్టీ కార్యకర్తలు, నాయకులతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖా ముఖి మాట్లాడుతారని, ఎంపీ మిథున్‌రెడ్డి జైలు నుంచి వచ్చాక ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ..'రాష్ట్రంలో అన్ని కమిటీలు నియమించిన మొట్టమొదటి నియోజకవర్గం పుంగనూరు నియోజకవర్గం అన్నారు. ఈసారి వైసిపి కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పుత్తా శివశంకర్‌రెడ్డి, నిసార్ అహ్మద్, మాజీ ఎంపీ రెడ్డప్ప ప్రసంగించారు.

మహిళల ఆరోగ్యమే లక్ష్యం

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం): మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ నిర్వహించామని మండల ప్రధాన వైద్యులు డాక్టర్ జి శ్రీనివాసులు తెలిపారు. ఆయన వెంట వచ్చినటువంటి ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మమతా రాణి, ఇఎన్‌టి స్పెషలిస్ట్ డాక్టర్ యుగంధర్ గైనకాలజిస్ట్ పాల్గొన్నారు. అన్ని రకాల వ్యాధులకు వారు ప్రాథమిక పరీక్ష లు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. స్త్రీలకు కేన్సర్ కు సంబంధించి ప్రాథమిక పరీక్ష నిర్వహించి అది రాకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్లు, ప్రతి రోజూ వ్యాయామం, బయట ఆహార పదార్థాలు తినకుండా స్థానికంగా లభించే ఆకుకూరలు, చిరుధాన్యాలు తీసుకోవాలని సలహాలు , సూచనలు చేశారు. వీరి వెంట వైద్యులు డాక్టర్ లహరి, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వైభవంగా విజయదశమి ఉత్సవాలు

ప్రజాశక్తి- పుంగనూరు: అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న చదల్ల శ్రీ సప్తమాతృక సమేత చౌడేశ్వరి దేవి విజయదశమి ఉత్సవాల్లో శనివారం శ్రీ అన్నపూర్ణేశ్వరిగా దర్శనమిచ్చారు. ఉదయం విష్ణుసూక్త, శ్రీ చౌడేశ్వరి హోమం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఉష్యశ్రీ దంపతులు, వారి కుమారులు విజయాదిత్య రెడ్డి, విక్రమాదిత్య రెడ్డిలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఎన్‌విఆర్ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఎన్‌విఆర్ టెన్నిస్ బాల్ క్రికెట్ కప్ సందర్భంగా జిల్లా నుంచి వచ్చిన వివిధ జట్ల మధ్య పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో చౌడేశ్వరి దేవి ట్రస్ట్ సభ్యులు, చదల్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆదిపరాశక్తి అలంకరణలో ముత్యాలమ్మ

ప్రజాశక్తి - రొంపిచెర్ల: రొంపిచెర్ల మండల కేంద్రంలో వెలసిన ముత్యాలమ్మ అమ్మవారు ఆదిపరాశక్తి అలంకరణలో శనివారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు శెట్టిపల్లి గుణశేఖర్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, శాంతి, పుణ్యాహ వచనం, కుంకుమార్చన, తీర్థ ప్రసాద వినియోగం పూజలు చేశారు. పూజా కార్యక్రమాలకు, అమ్మవారి ప్రత్యేక అలంకరణకు ఉభయ దారులుగా పూజా కార్యక్రమాలకు, అమ్మవారి ప్రత్యేక అలంకరణకు ఉభయదారులుగా జనార్ధన ఆచారి, సుధాకర్ అశ్విని, రూప్ కుమార్, మౌనిష్, సుందరమ్మ లు వ్యవహరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలి

ప్రజాశక్తి - రొంపిచెర్ల : పుట్టిన బిడ్డకు తల్లి వెంటనే ముర్రుపాలు తాగించాలని ఐసీడీఎస్ సూపరువైజర్ శిరీష తెలిపారు. మండలంలోని జాండ్లవారి పల్లి గ్రామ పంచాయతీ, జాండ్లవారి పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త అమరావతి, ఆయా ప్రభావతి. ఆశ కార్యకర్తలు నిరోషా, పద్మ పాల్గొన్నారు.

సీఎంను కలిసిన శ్రీధర్ యాదవ్

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు నెల్లేపల్లి గ్రామానికి చెందిన జిల్లా టిడిపి యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్‌తో కలిసి విజయవాడ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకి తనకు నామినేటెడ్ పదవి కేటాయింపుల్లో తనకు అవకాశం కల్పించాలని కోరుతూ బయోడేటా అందజేసినట్లు శ్రీధర్ యాదవ్ తెలిపారు.

దేవళంపేటలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -రొంపిచర్ల: పులిచెర్ల మండలం దేవళంపేట సచివాలయం ప్రాంగణంలో శనివారం స్వస్థ నారి సశక్తి పరివార్ అభయాన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తమ సిబ్బందితో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్ల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ మంచి కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇంటి వద్దే పరీక్ష చేయడానికి వచ్చిన ఆరోగ్య కార్యకర్తలకు సహకరించి నిర్లక్ష్యం చేయకుండా పరిక్షించుకోవాలని సూచించారు. ప్రజలందరికీ ఆరోగ్యం ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం వైద్యులు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లెక్కల ధనుంజయ నాయుడు, కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలు సమర్పణ

పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న గంగారపు గోపి దంపతులు

ప్రజాశక్తి- పూతలపట్టు: పూతల పట్టు మండలం వావిల్ తోట పంచాయతీ సమీపంలోని నొచ్చుపల్లి గ్రామ సమీపంలోని దుర్గమ్మ అమ్మవారికి టిడిపి చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధి గంగారపు గోపి, ఆయన సతీమణి కలిసి శనివారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆయన వెంట పలువురు టిడిపి నేతలు ఉన్నారు. రాష్ట్రంలో వర్షాలు సుభిక్షంగా పడి రైతులు ఆనందంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

లేఅవుట్‌ల క్రమబద్ధీకరించుకోవాలి: కమిషనర్

ప్రజాశక్తి- పలమనేరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనధికార లే-అవుట్‌ల క్రమబద్ధీకరణ పథకం 2020 ద్వారా 2025 జూన్, 30వ తేదీ నాటికి రిజిష్టర్ అయిన అనధికార లే-అవుట్ ద్వారా ప్రోత్సహకాలు 7శాతం ఓపెన్ స్పేస్ చార్జీలు, 10శాతం 45 రోజుల లోపు రుసుము చెల్లిస్తే పినలైజేషన్ ఛార్జిలు రాయితీ ఐదు శాతం, 46 రోజుల నుండి 90 రోజుల లోపు పూర్తి రుసుం చెల్లిస్తే రాయితీ లభిస్తుందన్నారు. పురపాలక సంఘ పరిధిలోని అనధికార లే- ఔట్ల యజమానులు, ఫ్లాట్ లబ్ధిదారులు అందరూ విధిగా 30 అడుగుల రోడ్ ను కలిగి ఉండాలని, డ్రైన్స్, నీటి పైప్ లైన్ లు తదితర మౌలిక వసతులు కల్పనకు వీలుగా ప్లాట్లను నిర్ణీత గడువు లోపు క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు. ఈ పథకం ద్వారా చట్ట బద్ధమైన భవన నిర్మాణ అనుమతులు, విద్యుత్, నీటి సరఫరా, డ్రైనేజి, సీనరేజి కనెక్షన్ల వంటి మౌలిక వసతులు కల్పిస్తామని, భవిష్యత్తులో న్యాయబద్ధమైన లావాదేవీలు, సులభతర రిజిస్ట్రేషన్లు , బ్యాంకు రుణాలు రెగ్యులర్ చేసిన ప్లాట్లపై మాత్రమే ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు.

పలమనేరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా పసుపులేటి దిలీప్



ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో జన సేన తరపున వైస్ ఛైర్మన్‌గా పలమనేరు నియోజకవర్గ జన సేన ఇన్‌ఛార్జి (పివోసి) పసుపులేటి దిలీప్‌ను డైరెక్టర్‌గా, గంగవరం మండలం పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్‌ని నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి, ఉమ్మడి చిత్తూరు జిల్లా జన సేన అధ్యక్షులు డాక్టరు హరి ప్రసాద్‌కు, పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తమ పైన ఉంచిన ఈ బాధ్యతను ఖచ్చితంగా , సక్రమంగా నిర్వహిస్తమని వారు తెలిపారు.

పర్యాటక రంగ అభివృద్ధి అవసరం: ఎంపీ

2కె రన్‌ను ప్రారంభిస్తున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ప్రజలు, విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ప్రతి రోజూ క్రమంగ అలసిపోతారని, వీరిలో విజ్ఞాన, వినోద యాత్రలు నూతన ఉత్సాహం నింపుతాయని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా గాంధీ విగ్రహం నుండి మెసానికల్ గ్రౌండ్ వరకు 2కె మారథాన్ రన్‌ను చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మెసానికల్ గ్రౌండ్స్ లో విద్యార్థులతో నిర్వహించిన సభలో ఎంపి ప్రసంగించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుల్లో, పెద్ద వారు వృత్తి, వ్యాపారం పరంగా తీరిక లేని జీవనం గడుపుతూ అలసిపోయి, విసుగెత్తిపోతుంటారని, వీరికి విజ్ఞాన, వినోద యాత్రలు నూతన ఉత్సాహం అందిస్తుందని తెలిపారు. టూరిజం అభివృద్ధి చెందితే స్థానికంగా ఉపాధి కలుగుతుందని, ప్రజలకు, రాష్ట్రానికి ఆదాయం చేకూరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక కళల అభివృద్ధి పరిరక్షణలో భాగంగా సెప్టెంబర్ 27న పర్యాటక దినోత్సవంతో పాటు సాంస్కృతిక దినోత్సవంగానూ గుర్తించిందన్నారు. పండుగలు, ప్రవర్తన సంస్కృతిలో భాగమని, మన ప్రవర్తనను బట్టి సంస్కృతిని అంచనా వేస్తారన్నారు. జిల్లా టూరిజం అధికారి నరేంద్ర మాట్లాడుతూ ప్రపంచంలో పర్యాటక ప్రదేశాల గుర్తింపు, పరిరక్షణ, చారిత్రక కట్టడాల పరిరక్షణ కొరకు ప్రపంచ పర్యాటక సంస్థ సెప్టెంబర్ 27 ను ప్రపంచ పర్యాటక దినోత్సవంగా గుర్తించిందన్నారు. పరిశ్రమలతో పాటు పర్యాటక రంగ అభివృద్ధి జరిగితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం 2కె రన్, ఎస్ఏ రైటింగ్, వక్తృత్వ పోటీలలలో గెలుపొందిన విద్యార్థులకు ఎంపి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్ర మం లో జిల్లా స్పోర్ట్ అథారిటీ అధికారి బాలాజీ, సమగ్ర శిక్షా ఏపిసి వెంకటరమణా రెడ్డి, ఎస్టేట్ ఎస్సి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు, చిత్తూరు పట్టణ సి ఐ మహేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

'బాలకృష్ణపై చర్యలు తీసుకోవాలి'

ప్రజాశక్తి -రొంపిచర్ల: అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని వైసిపి మహిళా విభాగం అధికార ప్రతినిధి కమలాపురం శ్రీదేవి రెడ్డి అన్నారు. శనివారం ఆమె రొంపిచర్లలో మాట్లాడుతూ బాలకృష్ణ మెంటల్ పర్సన్ అని సర్టిఫికెట్ తీసుకున్నాడని అలాంటివాళ్ళ ఎన్నికల్లో పోటీ చేయడం ఏపీ ప్రజల దౌర్భాగ్యం అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని సైకో అనడం అతని అహంకారానికి నిదర్శనమన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పుడు పేర్ని నాని ద్వారా రాయబారాలు నడిపి అతని సినిమా టికెట్ రేట్లు పెంచుకొని లబ్ధి పొంది ఇప్పుడు తిట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటివారు రాజకీయాలకు చాలా ప్రమాదకరమన్నారు. ఆయన ఏమైనా తాగి వచ్చి వాగారా? అని దుయ్యబట్టారు. ఆయన అల్లుడు లోకేష్ బాబు పెద్దల సభలో మహిళా ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పడం చేతకాక అసభ్య పదజాలంతో అరుస్తున్నాడన్నారు. వారి మాటలపై మాటలపై అసెంబ్లీ స్పీకర్ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

జీఎస్‌టీపై ప్రచారం చేయాలి

సచివాలయ సిబ్బందికి నోడల్ ఆఫీసర్ ఆదేశం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: జీఎస్‌టీపై సచివాలయ సిబ్బంది నోడల్ ఫీసర్ సుమతి ఆదేశించారు. గంగాధర నెల్లూరు మండలంలో జీఎస్టీ కి సంబంధించి నోడల్ ఆఫీసర్ సుమతి, ఎంపీడీవో మనోహర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీకి సంబంధించి తీసుకున్న నిర్ణయం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అంశాలకు సంబంధించి నాలుగు వారాలపాటు గ్రామ సచివాలయ పరిధిలోని అందరూ సచివాలయ సిబ్బందితో ప్రచారం చేయాలని సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ లోకేష్, జిఎస్టి ఉద్యోగులు పాల్గొన్నారు.

త్రిపుర సుందరి దేవిగా వైష్ణవి అమ్మవారు

ప్రజాశక్తి -పుంగనూరు: వైష్ణవి దేవి అమ్మవారి ఆలయంలో నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. చౌడేపల్లి మండలం పుదీపట్లలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో దసరా నవరాత్రులలో ఆరవ రోజు శనివారం లలిత త్రిపుర సుందరీ దేవి భక్తులకు దర్శనమిచ్చారు. వైష్ణవి దేవి, అమ్మవారికి ఆలయ అర్చకులు శ్రావణి ఉదయమే పంచామృత అభిషేకాలు, అనంతరం సౌందర్యలహరి పారాయణం చేస్తూ అమ్మవారికి ఎంతో ఇష్టమైన తామరులతో అమ్మవారిని అలంకరించి లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు పుంగనూరు చౌడేపల్లి పుదీపట్ల చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఉభయదారులుగా పుంగనూరుకు చెందిన న్యాయవాదులు వెంకట్రామయ్య శెట్టి, శైలేందర్ కుమార్ ధర్మపత్ని భాగ్యలక్ష్మి, కదిరికి చెందిన లక్ష్మణ్ కుమార్ ధర్మపత్ని నందినిలు వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

డ్రైనేజీ నిర్మాణం

ప్రజాశక్తి -రొంపిచర్ల: పులిచెర్ల మండలం అయ్యావాండ్లపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇంకుడు డ్రైనేజీలను పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి, చిత్తూరు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్ శనివారం ప్రారంభించారు. భూగర్భ జలాలను పెంపొందిం చేందుకు మ్యాజిక్ డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం రాజుల పల్లె పెద్ద హరిజనవాడలో నిర్మిస్తున్న మ్యాజిక్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. త్వరలో అన్ని గ్రామాలలో మ్యాజిక్ డ్రైనేజీల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యకమంలో రాష్ట్ర ఉపాధి హామీ చీఫ్ క్వాలిటీ కంట్రోల్ అధికారి గోపీచంద్, ఏపిడి శ్రీనివాసులు, ఏపీవో సౌభాగ్యవతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండల తహశీల్దారు కార్యాలయంలో ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు ఎమ్మెస్ ప్రసన్నకుమార్ ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ వేణుగోపాల్, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, ఆర్ఐ దాము పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండల ఎస్‌సి, ఎస్‌టి మండల నాయకులతో పాటు ప్రజలు పాల్గొని తమ సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులచే దళితులకు వస్తున్న ప్రభుత్వ సంబంధిత స్కీములను వివరించారు. ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ ఐసిడిఎస్, డ్వామా, వెలుగు, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విద్యా శాఖల ఉన్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖలో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల పనితీరును కూడా తెలిపారు. కరువు పనులకు పేదలకు పని దినాలను పెంచాలని తద్వారా ఎస్‌సిలను గుర్తించి వారికి పని కల్పించడంలో చొరవ తీసుకోవాలని దళిత నాయకులు సంబంధిత అధికారికి తెలిపారు. ప్రైవేట్ స్కూళ్లలో ఎస్‌సి, ఎస్‌టిలకు రావలసిన కోటాను అమలు చేసే బాధ్యత సంబంధిత మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ దేనని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి ఎస్టీ మానిటింగ్ కమిటీ సభ్యులు, వివిధ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా బధిరుల దినోత్సవం

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: ప్రపంచ బధిరుల, అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవం 2025 శనివారం జెడ్పీ కార్యాలయంలోని ఎన్టీఆర్ సమావేశం మందిరంలో జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా డిజేబుల్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ బి వినోద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో చిత్తూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వయోభేదం లేకుండా వివిధ వృత్తులలో స్థిరపడిన దాదాపు 300 మంది పైగా బధిరులు పాల్గొన్నారు. ప్రపంచంలో చాలా భాషలు ఉన్నా బధిరులకు మాత్రమే సొంత మైన ఒక సంజ్ఞా భాష మాత్రమే అని దాని ప్రాముఖ్యత గురించి , బధిరులు, వారి సాంఘిక సంక్షేమం, విద్య, సాంకేతిక, ఉపాధి వాటిపై చర్యలు, వారి అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభా వంతుల, హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి వినోద్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని ఏడు నియోజక వర్గాలలో 3,678 మందికి 4.69 కోట్ల రూపాయలతో విభిన్న ప్రతిభా వంతులకు, బధిరు లకు, సీనియర్ సిటిజన్లకు సహాయ పరికరాలు పంపిణీ చేశారు. లాప్‌ట్యాప్స్, స్మార్ట్ ఫోన్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, వీల్ చైర్, సంకక్రలు, వాకింగ్ స్టిక్స్, బ్లైండ్ వాకింగ్స్ స్టిక్స్ 913 మందికి సుమారు 37.97 లక్షల రూపాయలు విలువ కలిగిన ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ వెంకటనారాయణ, వికలాంగుల ప్రెసిడెంట్ మురళి, సేవ కార్యక్రమంలో ప్రతినిధి పార్థ పార్థసారథి నాయుడు, (మాజీ కౌన్సిలర్) పాల్గొన్నారు.

వ్యాధులను నిర్లక్ష్యం చేయొద్దు: ఎంపీ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ప్రతి మహిళ కుటుంబానికి వెన్నెముక లాంటిదని, మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం, ఆ ఊరు, ఆ మండలం, ఆ జిల్లా, ఆ రాష్ట్రం, ఆ దేశం సుఖ సంతోషాలతో ఉంటుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు పేర్కొన్నారు. శనివారం చిత్తూరులోని మురుకంబట్టు జివిజి కళ్యాణ మండపంలో జిల్లా వైద్య, డిసిహెచ్‌వో, ఐసిడిఎస్ శాఖల ఆధ్వర్యంలో స్వస్తినారి సశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరాన్ని చిత్తూరు ఎంపీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గర్భిణుల సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో నెలకు మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకుని స్వస్థ నారి - సశక్తి పరివార్ అభియాన్‌కు శ్రీకారం చుట్టారన్నారు. ఏ రోగాలు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న మెడికల్ క్యాంపుల ద్వారా తెలుసుకోవాలన్నారు. మెడికల్ క్యాంపులో ప్రివెన్షన్ ఫోకస్ చేస్తే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య చిత్తూరు జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చుడ ఛైర్మన్ కటారి హేమలత మాట్లాడుతూ మహిళలందరి ఆరోగ్యం కోసం ప్రత్యేక స్పెషలిస్ట్ డాక్టర్లు దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స చేస్తారన్నారు. ఆ దిశగా క్షేత్రస్థాయి సిబ్బంది ముందుగానే అవగాహన కల్పించాలన్నారు.

తుమిసి పెద్ద చెరువుకు కృష్ణమ్మ జలాలు

- చెరువులో కంపలు తొలగించండి
- కలెక్టర్ ఆదేశంతో కదలిక

ప్రజాశక్తి -శాంతిపురం: తుమ్మిశి పెద్ద చెరువు నుండి బెండపల్లి చెరువు వరకు హంద్రీ-నీవా నీరు వదిలేందుకు చెరువులో ఉన్న ముళ్ల చెట్లు, ఇతర కంపలు తొలగించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారని ఈ మేరకు వెంటనే చెట్లను తొలగించాని అధికారులు పేర్కొన్నారు. శనివారం ఉదయం 11 గంటలకు పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎన్ ఉదయ్ కుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, జిఎన్ రాజేంద్రప్రసాద్ , పివి నాగరాజు , సింగిల్ విండో చైర్మెన్ గోపాల్ , మండల మాజీ అధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు, గుంజర్లపల్లి సర్పంచ్ విజయరామిరెడ్డి, నడింపల్లి సర్పంచ్ బాలు, యూనిట్ ఇన్‌చార్జీలు , నారాయణస్వామి , అంజినేయరెడ్డి, మణ, తదితరులు పాల్గొన్నారు.

అన్యులపై చర్యలు తీసుకోవాలి

నాయీ బ్రాహ్మణ సంఘం నాయకుల వినతి

ఫిర్యాదు చేస్తున్న నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: ఎన్నో ఏళ్లుగా క్షురక వృత్తిపై ఆధారపడి తాము జీవిస్తున్నామని తాము కాకుండా స్థానికంగా బయటి రాష్ట్రం నుండి వచ్చిన నాయీ బ్రాహ్మణులు కాని వారు క్షురక వృత్తి కొనసాగిస్తూ తమ పోటీగా తయారవుతున్నారని వారిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణుల సంఘం నాయకులు కోరారు. శనివారం వారు మాట్లాడుతూ స్థానిక డీసీసీబీ బ్యాంకు పక్కన ఉన్న భవనంలో ముస్లిం మైనార్టీకి చెందిన సద్దాం క్షురక వృత్తి నిర్వహిస్తూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముస్తఫాను పనిలో పెట్టుకొని రాత్రి, పగలు 24 గంటల వ్యాపారం సాగిస్తున్నారని ఆరోపించారు. తమ సంఘ పరిశీలనలో నిజం బయటకు వచ్చిన కొన్ని రోజుల క్రితం ఈ అంశం పై అనుమానం కలిగిన నాయీ బ్రాహ్మణుల సంఘం సభ్యులు షాపు వద్దకు వెళ్లి పరిశీలించగా వాస్తవమని తేలిందన్నారు. వెంటనే మండల మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మండల టిడిపి అధ్యక్షుడు కిషోర్ గౌడ్ సమక్షంలో పంచాయితీ నిర్వహించారని తెలిపారు. ఆ సమావేశంలో సద్దాం తీసుకొచ్చిన పరికరాలకు డబ్బులు చెల్లించి స్వాధీనం చేసుకున్నారు. ఇకపై దుకాణాన్ని కొనసాగించవద్దని సద్దాం పెద్దల సమక్షంలో ఒప్పుకున్నాడన్నారు. అయినా రహస్య వ్యాపారం సాగిస్తున్నాడని ఆరోపించారు. అదే భవనంపై అంతస్తులో మరో ఇద్దరు ఉత్తరప్రదేశ్ వ్యక్తులతో పని చేయిస్తూ, కటింగ్, ఫేస్‌వాష్, ఇతర రకాల సేవలు రహస్యంగా కొనసాగిస్తున్నట్లు వెల్లడైందన్నారు. ఈ అంశంపై నాయీ బ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు చంగల్రాయప్ప, మర్చంట్ అసోసియేషన్ తో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో గతంలో ఫిర్యాదు చేశామని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అక్కడ ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముస్తఫా పని చేస్తున్నారని గుర్తించారు. సంబంధిత వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారని తెలిపారు. స్థానికుల అంచనా ప్రకారం 'అక్కడ పనిచేస్తున్న వారు నిజంగా అక్రమ కార్యకలాపాలకే పాల్పడుతున్నారా? లేక ఇంకేదైనా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారా?' అన్న సందేహం స్థానికుల మధ్య వ్యక్తం అవుతోంది. ఈ ఘటనపై పోలీసులు ఎలా దర్యాప్తు చేసి, ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

పోలీసుల వివరణ

వారిపై విచారణ పూర్తిచేసి పై అధికారులకు నివేదిక పంపామని పై స్థాయి అధికారుల ఆదేశాల మేరకు తగు

ఇంటి స్థలాల కబ్జా అవాస్తవం

కార్పొరేటర్ జయలక్ష్మి

మాట్లాడుతున్న చిత్తూరు 11వ డివిజన్ కార్పొరేటర్ జయలక్ష్మి

పజాశక్తి -చిత్తూరు అర్బన్: తాము ఇంటి స్థలాల కబ్జాకు పాల్పడ్డామని వైసిపి మహిళలు చేసిన ఆరోపణలో వాస్తవం లేదని ఇది పూర్తిగా అవాస్తవమని 11వ డివిజన్ కార్పొరేటర్ జయలక్ష్మి భర్త రవికుమార్ తెలిపారు. చిత్తూరు ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తమ తండ్రి 1978 వ సంవత్సరం నుంచి తమ గుట్ట పోరంబోకును చదును చేసి సాగు చేస్తున్నారని పట్టా కోసం అనేక మార్లు అధికారులకు అర్జీలు ఇచ్చామన్నారు. అయితే గత ప్రభుత్వంలో తమ కుటుంబం వైసీపీ కండువా కప్పుకుంటే పట్టా ఇస్తామని లేదంటే జగనన్న కాలనీకి ఇంటి స్థలాలు ఇస్తామని స్థానిక అప్పటి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ప్రలోభాలకు గురి చేశారన్నారు. అయినా తాము ఆయన ప్రలోభాలకు లొంగకుండా టిడిపిలోనే ఉన్నామన్నారు. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీలో 50 పట్టాలు మంజూరు చేశారని వైసిపి మహిళలు ఆరోపణలు చేశారని ఆ పట్టాలు ఎక్కడ వున్నాయో కూడా తెలియదన్నారు. తమ దళితవాడ యువకుడిని తమ పార్టీకి చెందిన నాయకులు దాడి చేశారని ఈ విషయంలో ఎస్‌సి, ఎస్‌టి ఎస్టీ కేసు నమోదయిందన్నారు. ఇందులో తనకు సంబంధం లేకపోయినప్పటికీ సంబంధం ఉందని తమ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు తనపై కుట్రకు పాల్పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని వైసిపి మహిళలను హెచ్చరించారు. ఈ సమావేశంలో 11వ డివిజన్‌కు సంబంధించిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై అక్కసుతోనే అక్రమ కేసులు: టిడిపి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : చిత్తూరు అభివృద్ధికి వైసిపి నాయకులు అనుకూలమా.. వ్యతిరేకమా..? స్పష్టం చేయాలని చిత్తూరు టిడిపి నాయకులు చిత్తూరు టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వారు ఎమ్మెల్యే కార్యాలయం ప్రజాదర్బార్ లో విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు ప్రజలకు నీటి కష్టాలు తీర్చాలని, భూగర్భ జలాలు పెంచడం, చెరువు అభివృద్ధిలో భాగంగా కట్టమంచి చెరువులో నిబంధనల ప్రకారం పూడికమట్టి తొలగించే పనులు చేపడితే వైసిపీ వారి అక్కసుతో విషప్రచారం చేస్తూ.. తమ పత్రికల్లో తప్పుడు కథనాలతో ప్రచురిస్తున్నారని ఆరోపించారు. అనేక సంవత్సరాలుగా పూడికతో నిండిన కట్టమంచి చెరువులో.. పూడిక తొలగించి భూగర్భ జలాలు పెంచి, నగర ప్రజల నీటి సమస్యలు తొలగించేందుకు.. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు.. అధికారుల నిర్దేశించిన కొలతల ప్రకారం పూడిక మట్టిని పరిసర ప్రాంతాల రైతులకు సరఫరా చేశారని.. ఈ విషయంపై వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా, తెరవెనక రాజకీయాలు చేస్తూ.. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తప్పుడు కేసు వేయించారని ఆరోపించారు. ఈ సమావేశంలో టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కె రమేష్ నాయుడు, పీసీఎస్ చైర్మన్ నాయుడు, ఏఎంసి చైర్మన్ యూన్స్ వెంకటేష్ యాదవ్, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ షణ్ముగం, నగర అధ్యక్షులు నరేష్, మహిళా విభాగం నాయకులు లీలావతి, నళిని, వరలక్ష్మి, కార్యదర్శి పద్మావతి, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, నాయకులు గోపాల్, ఉదయ్ పాల్గొన్నారు.

రైతుల ఇళ్ల వద్దకే పశువైద్యం

కడ పీడీ వికాస్ మర్మత్

పజాశక్తి -కుప్పం: గ్రామీణ ప్రాంత రైతుల ఇళ్ల వద్దకే వెళ్లి పశువులకు వైద్యం అందించడమే లక్ష్యంగా శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నూతన సంచార వైద్యశాలను కడ పీడీ వికాస్ మర్మత్ శనివారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశు వైద్య సేవలను రైతుల గడప వరకు చేరాలన్న లక్ష్యంతో శ్రీజ మహిళ మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆధునిక మొబైల్ వెటర్నరీ క్లినిక్‌ను కొత్త ఇండ్లు గ్రామంలో ప్రారంభించారు. పశువుల ఆరోగ్య అవసరాలను తీర్చే వినూత్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీడీ వికాస్ మర్మత్ సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెగా పశు వైద్య శిబిరంలో 300 ఆవులకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాక్సిన్లు వేశారు. 200 మంది రైతులకు వెటర్నరీ సేవలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీజ సంస్థ సీఈఓ తిమ్మప్ప సూర, రాజేంద్ర బాబు పిఇస్ హెడ్, జోనల్ మేనేజర్స్, డాక్టర్స్, సూపరువైజర్స్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తులసి పాల్గొన్నారు.

పీవీకేఎన్ కళాశాలలో పీజీ స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: పీవీకేయన్ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి) లో 2025-26 విద్యా సంవత్సరానికి, పీజీ స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో కామర్స్, కంప్యూటర్ సైన్స్ , ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఫిజిక్స్, జువాలజీ, ఇంగ్లీష్ సబ్జెక్టులలో అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. సంబంధిత సబ్జెక్టులలో ఓసి , బీసీలు 55 శాతం డిగ్రీలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 50 శాతం ఉత్తీర్ణత ఉండాలి. పీజీ ఎంట్రన్స్ రాసిన వారు పీజీ ఎంట్రన్స్ రాయని వాళ్ల కూడా అర్హులే. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు 9985957572, 9703799970 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

సిఎంను కలిసిన కుప్పం టిడిపి నాయకులు

సీఎంను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కుప్పం: అమరావతిలోసీఎం చంద్రబాబును కుప్పం టిడిపి నేతలు కలిసి కుప్పం నియోజకవర్గ అభి వృద్ధి కి సంబంధించిన పలు ప్రతిపాదనలు అందించారు. పికేయం ఉడా చైర్మన్ డాక్టరు సురేష్, రెస్కో చైర్మన్ ప్రతాప్, కడ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రాజ్ కుమార్ లు సీఎం చంద్రబాబును కలిశారు. నియోజకవర్గంలో అభి వృద్ధి కార్యక్రమాలతో పాటు పలు ప్రతిపాదనలను సీఎంకు వివరించినట్లు వారు తెలిపారు.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION), CHITTOOR
I.A.NO.965 of 2022 &
O.S.NO.1055 of 2022

Between:
M. Arul Dass ... Plaintiff
And:
1. K.Janardhan Reddy 2. K.Rama
3. K.E.Mohamad Rafiq @ Noor Ahamed ... Defendants

SUIT SUMMONS/NOTICE TO THE RESPONDENT/ DEFENDANT NO. 3

To,
K.E.Mohamad Rafiq @ Noor Ahamed, aged about 55 years, Muslim, Business, residing at D.No. 111, Fashion Wave, Muttumestri Street, Behind old bus stand Chittoor

The above suit has been filed by the plaintiff for permanent injunction and filed **I.A.No. 965 of 2022** for temporary injunction restraining the respondents/ defendants their men, agents, servants or their assignees, from interfering with the peaceful possession and enjoyment of the plaint/ petition schedule mentioned properties and the above case is posted to dt. **14.10.2025** for your appearance and that you are hereby requested to appear before the above said Hon'ble Court either in person or through advocate at about **10.30 AM on 14.10.2025**. Failing which the case will be decided on merits.

V.JAYA KUMAR, Advocate,Chittoor

IN THE COURT OF THE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) OF CHITTOOR
O.S.NO. 782 OF 2024

Between: -
V. Krishna Moorthy ..... Plaintiff
And: -
Smt Bhagyalakshmi & others, ... Defendants

NOTICE TO THE DEFENDANT NO.2

To:**D2**
S. Ramesh Babu,S/o Late V. Subramanyam, r/at D.No.17-192, Kummara Veedhi, Chittoor Town & District.
Sir,

Please take notice that the above-named plaintiff filed the above suit against you and others for declaration of his right and title along with consequential relief of permanent injunction and for disbursing the acquisition amount to the plaintiff in respect of the suit schedule mentioned properties and for other reliefs. The above suit is posted for your appearance before the Hon'ble court on **24.10.2025**. Please be present on the said date before the Hon'ble court at about **10:30 AM** either in person or through an advocate and to raise objections if any, failing which, the matter will be decided exparte in your absence.

K.SATHYA MOORTHY,
Advocate,Chittoor,
Place: Chittoor Date: 24.09.2025

IN THE COURT OF PRL CIVIL JUDGE (SENIOR DIVISION) OF CHITTOOR
H.M.O.P.NO.73 OF 2025

Between:
G.Pavanakumari ....Petitioner
And:
N.Venkatesh ...Respondent

NOTICE TO THE RESPONDENT

To:
N.Venkatesh,S/o G.Narasimhulu, D.No.9-341, Vanniar Block, Chittoor Town & District.
Sir,

Please take notice that the above named petitioner filed the above HMOP as against you seeking dissolution of marriage between you and petitioner on the ground of cruelty and desertion and the above case is posted to **06-11-2025** for your appearance. Please be present on the said date before the said court at about **10.30 a.m**. either in person or through an advocate and to raise your objections if any, failing which the matter will be decided as exparte in your absence.

K. KUMARASWAMY,
Advocate for Petitioner
Place: Chittoor Date: 25.09.2025

IN THE COURT OF THE DISTRICT MUNSIF,TIRUVALLUR
I.A. No. 14/2024
in
O.S. 158/1989

Between:
I. Mallikarjuna Sharma, S/o Venkataramanaiah, 6-3-1243/156, Hyderabad-500082, Telangana.
...Petitioner/7 th Plaintiff

AND

1. Chandrasekhar, N., S/o I. Lalitha and Maj. N.V. Krishnamurthy, G-8, AWHO Colony, Sector C, Sikh Road, Secunderabad-500009.
...9 th Respondent/ 10 th Plaintiff
2. Cdr. M.V. Vasudevan, S/o M. Venkatramayya, G-505, Jala Vayu Towers, Gandhinagar, Hyderabad-500080.
...R-19/D-28 Defendant
3. Lalitha (DIED), W/o U. Krishnamoorthy, 106, Jyothi Kailash Society, Satellite Nagar, AHMEDABAD – 380015.
R-28/D-19 Also in the same Court

Between:
I. Mallikarjuna Sharma, S/o Venkataramanaiah, 6-3-1243/156, Hyderabad-500082, Telangana.
Petitioner/7 th Plaintiff

AND

1. M. MADHAVI (DIED), w/o M. Lakshmikantam, 2-2-1123/1, New Nallakunta, Hyderabad – 500 044. - R-23/D-12
2. Dr. M. SADASIVAIAH (DIED), S/o late M. Sundaresam, No. 1-9-295/13/A/2, Vidyanagar, Hyderabad-500044 – R-42/D-33
3. M. SARADA, D/o late M. Sundaresam, 11-70, S.V. Nagar, Tirupati. R- 44/D-35
4. M. VENKATESWARLU (DIED), S/o late M. Sundaresam, C/o Ms. Subbu Lakshmi, PP Reddy Retirement Homes, Plot No: 41, RCI Rd, beside Recover Hospitals, Mallapur, V, Balapur, Hyderabad, Telangana 500005. R- 45/D-36
5. M. SUGUNAMMA, W/o C. Seshaiah, C1-308 Aditya Sunshine Apartments, Shilpa Hills, Hanuman Nagar, Kondapur, Hyderabad, Telangana 500084. R-47/D-38
6. M. ARAVIND, S/o late M. Sundaresam, 506 A Block, Ramkey 1 Marvel, Gajula Ramaram, Kukatpalli, Hyderabad. R-48/D-39
7. P. Viswanadham, S/o P. Subramanyam, Flat No. 202, Tirumala Gardens, Rangaraju Lane, Opp. Barishta, Road No. 1, Banjara Hills, HYDERABAD - 500 034. R- 50/D-41
8. P. Anuradha, W/o Venugopal, Kukatpalli, HYDERABAD - 500 034. R-51/D-42
9. M. Sujatha, W/o late M.V. Krishnaswamy, Champaka, Plot No. 10, Road No. 4, Alkapuri, S.R.K. Puram, Hyderabad - 500 035. R-52/D-43
10. U. Archana, D/o late M.V. Krishnaswamy, Champaka, Plot No. 10, Road No. 4, Alkapuri, S.R.K. Puram, Hyderabad - 500 035. R-53/D-44

* * *

NOTICE TO RESPONDENTS 9, 19 & 28 and to RESPONDENTS 23, 42, 44, 45, 47-48, 50-53:

Please take notice that in the above final decree petition, IA No. 14/24, the Hon'ble Court was pleased to order Notice to Respondents. Hence You are hereby called on to enter appearance on **10-10-2025** at 10.30 a.m. in the above stated Court either in person or through an advocate if you have any objection; otherwise, the petition will be decided ex partie in your absence.

Dr. M. Thanigaivel & M. Padmini,
Advocates.
70 Gandhi Road, Tiruvallur-602001.
Mob: 9443640888 & 9443521985.